# మినీ కథ

# పడక సుఖం




నీరజ ఫోన్ అందుకొంది.

ఆమె మనసు ఆత్రుత పడుతోంది.

ఇంతలో అవతలవైపుకంఠం గుర్తుపట్టి "హలో నేను నీరజను మీరింకా బయలు దేరినట్టులేదు. ఇప్పటికే రెండుసార్లు ఫోన్ చేసా. అవతల టైముఅయిపోతోంది. అయన వచ్చేస్తారు. వెంటనే బయలుదేరి రండి."

"సారీ మేడమ్ నాకు ఛాలా పనులున్నాయ్. మా అసిస్టెంటును పంపిస్తాను. ఈపాటికి మీయింటి దరిదాపుల్లో వుంటాడు."

ఫోన్ క్లిక్‌మంది. నీరజ మనసు ఎలాగోవుంది. అతనువచ్చి ఇంకా పని చేస్తూవుంటె ఆపాటికి తన భర్తవచ్చి చూస్తే ఇంకేమన్నా వుందా? ఈరోజు నామీద కారాలు మిరియాలు నూరుతారు. ఆగ్రహంతో చిందులు తొక్కుతారు.

తలుపు చప్పుడైంది. నీరజవెళ్ళి తలుపు తీసింది. ఇందాక ఫోన్‌లో మాట్లాడినతను పంపినవ్యక్తిగా మోను అనుకొంది.

"మీరేనా ఇందాక ఫోన్‌చేసింది?" అన్నాడతడు.

"నేనే. అయన తన అసిస్టెంటును పంపుతానన్నారు. మీరేనా?" అంది నీరజ.

"అవును నేనే. పని ప్రారంభించమంటారా?"

"ఇక్కడ కాదు. లోపల బెడ్‌రూమ్‌లో."

"సరే పదండి. త్వరగా పనిచేసి పోవాలి అవతల నాకింకా చాలామంది వెయిట్ చేస్తున్నారు."

"ముందు పైనున్న బట్టలు తీసేయండి."

"అన్నీ తీసెయ్యమంటారా?"

"మీకు ఇబ్బందిగావుంటే వద్దులెండి. పనిత్వరగా పూర్తవ్వడానికి చెపుతున్నాను."

బట్టలన్నీ తీసివేసింది నీరజ.

"ఇకమీకు ఏఅడ్డంకి లేదనుకుంటా, ప్రారంభించండి" అంది నీరజ.

"లైటేస్తే బాగుంటుంది. ఇక్కడ కొంచెం చీకటిగావుంది."

"అరెరె బల్బు మాడిపోయినట్టుంది."

"సరెలెండి. పెద్ద వెలుతురులేకున్నా ఫరవాలేదు. అలవాటయిన పనేగా."

రెండు నిమిషాల తర్వాత గదిలో శబ్దాలు వినిపించాయి.

"మరీ అంతగట్టిగా కొట్టకండి. పక్కింటివాళ్ళ సమస్య ఒకటుంది."

"అయిపోయిందిలెండి. ఇంక ఓ నిముషంచాలు." ఆయాస పడుతూ చెప్పాడు.

"అరె. అప్పుడే చేసేసారె."

"అలవాటయిన పనే అన్నాను కదండి."

"ఇంక మళ్ళీ మీఅవసరం రాదనుకుంటాను?"

"ఒకసారి చేస్తేచాలు. జీవితాంతం గుర్తుంటుంది."

"ఈ మంచం చూసినపుడల్లా మీరే గుర్తొస్తారు. ఎంతిమ్మంటారు?" అడిగింది.

"మీ తృప్తినిబట్టి ఇవ్వండి."

"మామూలుగా ఈపనికి ఎంతతీసుకుంటారు?"

"ఇరవై రూపాయలు"

"పట్టుమని పదినిమిషాలు కాలేదు. ఇరవైరూపాయలా?"

"శ్రమతోకూడిన పనికదండి."

ఇరవై రూపాయల నోటుతీసి ఇచ్చింది.

"ఇంక నలుగురు ఎక్కినా మంచానికి గానీ మంచం కోళ్ళకుగానీ ఏమీ కాదులెండి. బ్రహ్మాండంగా రిపేర్ చేసేసాను" అంటూ బాడిసెలు తీసికొని వెళ్ళిపోయాడా కార్పెంటర్. •

## మొహం చూసి అంతాచెప్పేయొచ్చు

నాడి, జ్యోతిష్యం, సంఖ్యాశాస్త్రం గ్రాఫాలజీ, హస్తసాముద్రికం మొదలయిన కళలన్నీ మనిషి భవిష్యత్‌ని స్వభావాలని తెలియచేసేవే. అలాగే ఫేస్ రీడింగ్ కూడా గ్రాఫాలజీలో సైంటిఫిక్‌గా ఫేస్ రీడింగ్‌ని ఓకళగా తీర్చిదిద్దారు, విదేశీ సైకాలాజిస్ట్‌లు వారం వారం ఫేస్ రీడింగ్ గురించి మీరు చదవచ్చు ఈ వారం ..

— టి. ఉమా

### కనుబొమ్మలు



1. ధనస్సు ఆకారంలో వంగి వుండే కనుబొమ్మలుండే స్త్రీ అందరిమన్ననలూ సంపాదించగలిగి, ప్రియుడిని సరస సల్లాపాల్లో స్వర్గపుటంచులుచూపించ గల సుగుణాలరాశి.



2. కనుబొమ్మలు చివరపైకి ఎత్తుగా ఒంపుతిరిగి వుంటే, అహంకారి, ఉత్సాహవంతురాలు, స్వతంత్ర స్వభావం కలిగివున్న చక్కని శరీర సౌష్టవం కలిగిన ఆడది.



3. బాగా క్రిందకి ఒంపుతిరిగివున్న కనుబొమ్మలుగల ఆడవాళ్ళు శృంగారం పట్ల తక్కువ శ్రద్ధాసక్తులు కలిగివుంటారు. ఇతరుల దృష్టిలో సౌశీల్యవంతులు కారు అనే అభిప్రాయం కలుగజేస్తారు.



4. పొట్టి కనుబొమ్మలు కలిగిన ఆడవాళ్ళు మంచి ప్రేమికులు. ఉన్నత ఆశయాలు స్వతంత్ర భావాలు కలిగిన వారు. శృంగారదేవతలు. వాళ్ళకెప్పుడూ ముక్కుమీద కోపం వుంటుంది. అభిప్రాయాల్లో స్థిరత్వం తక్కువ.



5. సరళరేఖలా వుండే కనుబొమ్మలు కలిగిన ఆడవాళ్ళు ధైర్యవంతులు, చురుకైనవారు, క్రీడలపట్ల ఆసక్తి, ప్రకృతి సౌందర్యం పట్ల ఆరాధన కలిగివుంటారు.